క్లుప్తంగా

మత్స్యగాంధీ యోజన పథకంపై అవగాహన



సదస్సులో పాల్గొన్న అధికారులు

జ్యోతినగర్: ప్రధానమంత్రి మత్స్యగాంధీ యోజన పథకంపై శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. శుక్రవారం రామగుండం కార్పొరేషన్ ఐదో డివిజన్ జంగాలపల్లిలో ప్రధానమంత్రి మత్స్యగాంధీ యోజన పథకం గురించి కేంద్ర ప్రభుత్వ సహకారక సంస్థ మినిస్ట్రీ ఆఫ్ కోఆపరేటివ్ తెలంగాణ–ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల ఇన్‌చార్జి శ్రీనివాస్ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ప్రధానమంత్రి మత్స్యగాంధీ తెలంగాణ–ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల చైర్మన్ భూమయ్య, మత్స్యగాంధీ పెద్దపల్లి ఇన్‌చార్జి పద్మ, మంచిర్యాల జిల్లా ఇన్‌చార్జి సంపత్ పాల్గొని లబ్ధిదారులకు మార్గదర్శకాలు చేశారు. జిల్లా పర్యటనకు వచ్చిన కేంద్ర ప్రభుత్వ సహకార సంస్థ కోపరేటివ్ తెలంగాణ–ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల ఇన్‌చార్జి శ్రీనివాస్‌ను బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర నాయకులు సోమారపు లావణ్య సన్మానించారు.

జరిమానా చెల్లిస్తే పశువులను అప్పగిస్తాం

కోల్‌సిటీ: రోడ్లపై తిరుగుతున్న పశువులను నగరపాలకసంస్థ ఆధ్వర్యంలో బంజరు దొడ్డికి తరలించిన నేపథ్యంలో రెండు రోజుల్లోగా యజమానులు జరిమానా చెల్లించి, మళ్లీ రోడ్లపై వదలబోమని హామీపత్రం ఇచ్చి తీసుకెళ్లొచ్చని నగరపాలక కమిషనర్ సీహెచ్ శ్రీకాంత్ తెలిపారు. గడువు తేదీ దాటిన తర్వాత వాటిని ఇతర ప్రాంతాల్లోని గోశాలలకు తరలిస్తామని పేర్కొన్నారు.

నిమజ్జనం ఏర్పాట్ల పరిశీలన



ఏర్పాట్లను పరిశీలిస్తున్న అధికారులు

కమాన్‌పూర్: మండలంలోని గుండారం రిర్వాయర్ వద్ద వినాయక నిమజ్జన ఏర్పాట్లను శుక్రవారం అధికారులు పరిశీలించారు. 13న నిమజ్జనం ఉన్న నేపథ్యంలో మండల పరిధి నుంచే కాకుండా ఇతర ప్రాంతాల నుంచి వినాయక విగ్రహాలను గుండారం రిజర్వాయర్‌లో నిమజ్జనం చేస్తారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా అన్ని సంబంధిత శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని మండల ప్రత్యేక అధికారి దోమ ఆదిరెడ్డి ఆదేశించారు. ఎస్సై కొట్టె ప్రసాద్, తహసీల్దార్లు లలిత, వాసంతి, ఎంపీవో భాస్కర్, ఆర్ఐ గౌతం, కార్యదర్శి ప్రసాద్ ఉన్నారు.

విద్యార్థికి ఆర్థికసాయం



నగదు అందజేస్తున్న ప్రిన్సిపాల్ సుధాకర్

కమాన్‌పూర్: మండలంలోని గుండారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ద్వితీయ సంవత్సరం చదువుతున్న బియ్యాల శివానికి శుక్రవారం కళాశాల ప్రిన్సిపాల్ సుధాకర్, సిబ్బంది రూ.20వేలు అందజేశారు. శివాని తండ్రి చంద్రమౌళి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. కాగా నిరుపేద కుటుంబం కావడంతో కళాశాల సిబ్బంది, విద్యార్థులు జమ చేసిన నగదు విద్యార్థికి అందజేశారు. సిబ్బంది రమేశ్, హేమచందర్, బాబురావు, రూపరాణి, లక్ష్మి ఉన్నారు.

సీఎం దిష్టిబొమ్మ దహనం



దిష్టిబొమ్మ దహనం చేస్తున్న నాయకులు

ఓదెల: బీఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి ఇంటిపై దాడిని నిరసిస్తూ ఓదెలలో బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు పోలోజు రమేశ్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను శుక్రవారం దహనం చేశారు. నాయకులు బోడకుంట కుమార్, మార్క రమేశ్, నాగపూరి రవి, సూత్రాల శ్రావణ్, బీరం రవి, కొండ్ర రవి, అప్పని బక్కయ్య, బండ నిఖిల్, బోడకుంట నాగరాజు పాల్గొన్నారు.

క్రమ శిక్షణతోనే ఉన్నత లక్ష్యాలు సాధించవచ్చు

మంథని: విద్యార్థి దశ నుంచే క్రమశిక్షణతో జీవిస్తే ఉన్నత లక్ష్యాలను సాధించవచ్చని విశ్రాంత ప్రిన్సిపాల్ అంబరీష్ అన్నారు. మంథని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో శుక్రవారం జరిగిన ఫ్రెషర్ డే వేడుకల్లో ఆయన మాట్లాడారు. ప్రిన్సిపాల్ సయ్యద్ సలీం అన్నారు. అధ్యాపకులు శశాంక్, తిరుమల్, తిరుపతి, శ్రీదేవి, నగేష్, శ్రీధర్‌రావు ఉన్నారు.



పెద్దపల్లిరూరల్: హన్మంతునిపేటలో..



గోదావరిఖనిటౌన్: కుంకుమ పూజలో మహిళలు




కమాన్‌పూర్: గుండారం శ్రీరాంనగర్‌లో..



జ్యోతినగర్: పూజల్లో పాల్గొన్న ఏసీపీ రమేశ్





పెద్దపల్లిలో వినాయకునికి కుంకుమ పూజలు చేస్తున్న మహిళలు



సుల్తానాబాద్‌లో కుంకుమ పూజ



యైటింక్లయిన్‌కాలనీ: పూజల్లో మహిళలు



రామగుండం: కుంకుమ పూజలో మహిళలు

ఘనమైన పూజలు అందుకో గణపతి

పెద్దపల్లిరూరల్/సుల్తానాబాద్/జూలపల్లి/ఎలిగేడు/కమాన్‌పూర్/రామగుండం/యైటింక్లయిన్‌కాలనీ: జైబోలో గణేశ్ మహారాజ్ కీ జై.. అంటూ భక్తులు గణపతి మండపాల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. ఈ మేరకు శుక్రవారం జిల్లా వ్యాప్తంగా గ్రామాల్లో కొలువైన గణపతి విగ్రహాల వద్ద కుంకుమ పూజలు చేశారు. అనంతరం అన్నదానం చేశారు.

సవరించిన ముసాయిదా ఓటరు జాబితా విడుదల

జూలపల్లి: మండల కేంద్రంతో పాటు గ్రామాలకు సంబంధించిన సవరించిన ముసాయిదా ఓటరు జాబితాను మండల పంచాయతీ అధికారి అనిల్ రెడ్డి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో కార్యాలయ నోటీసు బోర్డుతో పాటు ఆయా గ్రామాల పంచాయతీ కార్యాలయం నోటీసు బోర్డులో ఓటరు జాబితా ప్రదర్శించారు. ఎంపీవో మాట్లాడుతూ ఓటరు జాబితాలో అభ్యంతరాలు ఉంటే ఈ నెల 14 నుంచి 21 వరకు సవరణకు అవకాశం ఉందని పేర్కొన్నారు. తప్పులుంటే పంచాయతీ కార్యదర్శికి దరఖాస్తు చేయాలని సూచించారు. సీనియర్ అసిస్టెంటు, సిబ్బంది, కార్యదర్శులు పాల్గొన్నారు.

పాలకుర్తి: మండల పరిషత్ కార్యాలయంతో పాటు అన్ని గ్రామ పంచాయతీల కార్యాలయాల్లో ఓటరు జాబితాను ప్రదర్శించారు. అభ్యంతరాలు ఉంటే పంచాయతీ కార్యాలయంలో సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీవో శశికళ సూచించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీవో సుదర్శన్‌తో కలిసి ఓటరు జాబితాను ప్రదర్శించారు. ఉపాధిహామీ మండల ఏపీఎం కొమురయ్య, నక్క సంపత్ పాల్గొన్నారు.



పాలకుర్తి: జాబితా ప్రదర్శిస్తున్న ఎంపీడీవో శశికళ

సుల్తానాబాద్‌రూరల్: రాష్ట్ర ఎన్నికల కమిషన్ షెడ్యూల్ ప్రకారం సుల్తానాబాద్ మండలంలోని పంచాయతీల్లో శుక్రవారం ఓటర్ల జాబితాను నోటీస్ బోర్డులపై ప్రదర్శించారు.

ముత్తారం: మండలంలోని మైదంబండలో ఓటరు జాబితాను శుక్రవారం ఎంపీడీవో సురేశ్ విడుదల చేశారు.

రామగిరి: మండల ప్రజా పరిషత్ కార్యాలయలో శుక్రవారం ఎంపీడీవో బద్రి శైలజారాణి ఆయా పంచాయతీల వారిగా ఎన్నికల ముసాయిదా ఓటర్ల జాబితాను విడుదల చేశారు. ఎంపీవో ఉమేశ్‌కుమార్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్.కృష్ణయ్యకు బహుమతి



బహుమతి అందజేస్తున్న రాజకుమార్

సుల్తానాబాద్: రాజ్యసభ ఎంపీ, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్యకు పీఆర్వో, బీసీ సంక్షేమ యువజన సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ తంగళ్లపల్లి రాజ్‌కుమార్ బహుమతి అందజేశారు. శుక్రవారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

నిషేధిత మందులు అమ్మితే చర్యలు

సుల్తానాబాద్: ఫెర్టిలైజర్, పెస్టిసైడ్స్ షాపుల్లో ప్రభుత్వ నిషేధిత మందులు అమ్మితే షాప్ యజమానిపై చర్యలు తీసుకుంటామని మండల వ్యవసాయ అధికారి డేవిడ్ రాజు అన్నారు. మండల కేంద్రంలోని 8 ఫర్టిలైజర్ షాపుల నుంచి శుక్రవారం శాంపిల్స్ సేకరించి ల్యాబ్‌కు పంపినట్లు ఆయన తెలిపారు. ఆయన మాట్లాడుతూ పలుర కాల శాంపిల్స్ తీసి ల్యాబ్స్ పంపిస్తున్నామని, నకిలీవని తేలిన షాపుపై చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఏఈవోలు సౌమ్య, రాజు, ప్రశాంత్, స్వప్న, పద్మ, రవితేజ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్టు



ఓదెల: పొత్కపల్లి పోలీస్‌స్టేషన్‌లో నాయకులు



ధర్మారం: రాస్తారోకో చేస్తున్న నాయకులు

రామగుండం/జూలపల్లి/కమాన్‌పూర్/సుల్తానాబాద్‌రూరల్/ధర్మారం/ఓదెల/కాల్వశ్రీరాంపూర్: బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పాడి కౌశిక్‌రెడ్డి, అరికెపూడి గాంధీ మధ్యలో వివాదం జరుగుతున్న విషయం తెలిసిందే. ఈ ఘర్షణలను నివారించేందుకు రాష్ట్ర పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు శుక్రవారం పోలీసులు బీఆర్ఎస్ నాయకులను ముందస్తుగా అరెస్టు చేశారు.

వైద్యుడిపై దాడిచేసిన వారిని కఠినంగా శిక్షించాలి

గోదావరిఖనిటౌన్: పెద్దపల్లి పట్టణంలోని పిల్లల డాక్టర్ రాజేశ్‌పై ఖదీర్ దాడి చేసిన ఘటనలో డాక్టర్ తీవ్రంగా గాయపడ్డారని, దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు విశ్వహిందూ పరిషత్ విభాగ్ కార్యదర్శి అయోధ్య రవీందర్ తెలిపారు. ఈమధ్య కాలంలో వైద్యులపై మైనార్టీ దాడులు పెరిగాయని హిందూ సమాజం గమనిస్తోందని ఆయన తెలిపారు. వైద్యులపై ఇలాంటి దాడులు సమాజం క్షమించదని, వ్యక్తిగతంగా బాధ ఉన్నప్పటికీ చట్టాన్ని చేతుల్లోకి తీసుకోరాదన్నారు. వైద్యుడిపై దాడిచేసిన వారిని కఠినంగా శిక్షించాలని కోరారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక



అభినందిస్తున్న నరేందర్‌రెడ్డి

సుల్తానాబాద్: నిర్మల్‌లో ఈనెల 16వరకు జరుగనున్న రాష్ట్రస్థాయి జూనియర్స్ బేస్‌బాల్ పోటీలకు సుల్తానాబాద్ అల్ఫోర్స్ పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ నరేందర్ రెడ్డి తెలిపారు. ఎంపికైన విద్యార్థులను పి.అభిషేక్, సన్వీత్‌కుమార్, కె.సుయాస్, రిత్విక్, ఎస్.ప్రణయ్‌కుమార్‌ను శుక్రవారం పాఠశాల ఆవరణలో అభినందించారు.

సంక్షిప్త వార్తలు

● **గుండెపోటుతో ఎన్టీపీసీ కాంట్రాక్టు కార్మికుడు మృతి**

జ్యోతినగర్: ఎన్టీపీసీ రామగుండం ప్రాజెక్టు డీఎం ప్లాంటులో కాంట్రాక్టు కార్మికుడిగా విధులు నిర్వహిస్తున్న చిలుక గట్టయ్య (51) గురువారం అర్ధరాత్రి గుండెపోటుతో మృతి చెందాడు. వివరాలిలా ఉన్నాయి. నర్రాశాలపల్లెలో కుటుంబంతో జీవిస్తున్న గట్టయ్యకు గురువారం అర్ధరాత్రి అకస్మాత్తుగా ఛాతిలో నొప్పి రావడంతో ఇంట్లో కుప్పకూలిపోయాడు. కుటుంబసభ్యులు చికిత్స నిమిత్తం గోదావరిఖని ప్రభుత్వ ప్రాంతీయ ఆస్పత్రితో చేర్పించగా చికిత్స అందేలోపు మరణించాడు. గట్టయ్య మృతికి పెద్దపల్లి కాంట్రాక్టు కార్మికుల సంఘం(ఐఎఫ్‌టీయూ) ప్రధాన కార్యదర్శి చిలుక శంకర్‌తో పాటు జేఏసీ నాయకులు, నర్రాశాల పల్లె గ్రామస్తులు సంతాపం తెలిపి నివాళి అర్పించారు.

● **చలో హైదరాబాద్ విజయవంతం చేయండి**

యైటింక్లయిన్‌కాలనీ: సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో 30న చేపట్టనున్న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఐఎఫ్‌టీయూ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.అశోక్ పిలుపునిచ్చారు. శుక్రవారం ఆర్జీ–2 ఏరియా యైటింక్లయిన్‌కాలనీ బంగ్లాస్ ఏరియా కాంట్రాక్ట్ కార్మికులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.

● **వాహనాలు సీజ్**

పాలకుర్తి: మండల పరిధిలో అక్రమంగా మట్టి తరలిస్తున్న వాహనాలను రెవెన్యూ అధికారులు పట్టుకుని సీజ్ చేశారు. ఆర్ఐ ఇంతియాజ్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని జయ్యారం గ్రామ శివారులో నుంచి కుక్కలగూడుర్ గ్రామ శివారులో నూతనంగా నిర్మిస్తున్న పెట్రోల్ బంక్‌కు అక్రమంగా మట్టిని తరలిస్తున్నారు. తహసీల్దార్ జ్యోతికి అందిన సమాచారం మేరకు కుక్కలగూడుర్ గ్రామ శివారులో మట్టిలోడ్‌తో ఉన్న రెండు లారీలను పట్టుకుని సీజ్ చేసి బసంత్‌నగర్ పోలీస్‌స్టేషన్‌కు తరలించామని తెలిపారు. అదేవిధంగా బసంత్‌నగర్‌లో అక్రమంగా మట్టిని తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను సైతం సీజ్ చేసి బసంత్‌నగర్ పోలీస్‌స్టేషన్‌కు తరలించినట్లు ఆర్ఐ పేర్కొన్నారు.

● **అవగాహనతోనే ఎయిడ్స్ నివారణ**

కోల్‌సిటీ: అవగాహనతోనే హెచ్ఐవీ, ఎయిడ్స్‌ను నివారించవచ్చని గోదావరిఖని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి(జీజీహెచ్)లోని ఐసీటీసీ కౌన్సిలర్ కె.శంకర్ అన్నారు. ఆస్పత్రిలో శిక్షణ పొందుతున్న ఎంఎల్‌టీ, డీఎంఎల్‌టీలకు శుక్రవారం ల్యాబ్ ఇన్‌చార్జి లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో హెచ్ఐవీపై అవగాహన సదస్సు నిర్వహించారు. ల్యాబ్ టెక్నీషియన్ శ్రీను, పీపీటీసీటీ కౌన్సిలర్ రాజన్న పాల్గొన్నారు.

● **ఎస్జీటీ ఉపాధ్యాయులపై వివక్ష తగదు**

ధర్మారం: సెకండరీ గ్రేడ్ టీచర్లపై ప్రభుత్వానికి వివక్ష తగదని ఎస్జీటీయూ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ దొడ్ల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మండలంలోని వివిధ పాఠశాలల్లో శుక్రవారం సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.

● **తెలంగాణ చరిత్ర పుస్తకాల్లో చేర్చాలి**

రామగిరి: తెలంగాణ చరిత్రను భవిష్యత్ తరాలకు తెలిసేలా పాఠ్య పుస్తకాల్లో చేర్చాలని బీజేపీ మండల అధ్యక్షుడు ముల్మూరి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. సెంటనరీకాలనీలో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు.

● **అసత్య ప్రచారాలు మానుకోవాలి**

రామగిరి: అమాయకులైన కాంట్రాక్టు కార్మికులకు మాయమాటలు చెప్పి కాలం గడుపుతున్న సదరు నాయకుడు ప్రభుత్వం, ఐఎన్‌టీయూసీ యూనియన్‌పై చేస్తున్న అసత్య ప్రచారాలు మానుకోవాలని ఐఎన్‌టీయూసీ అసంఘటిత కార్మిక సంఘం మండల అధ్యక్షుడు ఉడుత శంకర్ అన్నారు. స్థానిక శ్రీపాదభవన్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

● **సీతారాం ఏచూరికి సంతాపం**

పెద్దపల్లిరూరల్: సీపీఎం అగ్రనేత సీతారాం ఏచూరి మరణం కార్మికవర్గానికి తీరని లోటని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి జ్యోతి అన్నారు. శుక్రవారం పెద్దపల్లిలో ఏచూరి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కొత్తగూడెం ఎమ్మెల్యే సాంబశివరావు సంతాపం తెలిపారు.

ఏచూరి మరణం తీరని లోటు

సుల్తానాబాద్: సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మరణం కమ్యూనిస్టు పార్టీలకు తీరని లోటని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్యంరావు అన్నారు. మండల కేంద్రంలోని గొల్లపల్లి గోదాముల వద్ద శుక్రవారం సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు.

● **ఐక్యతతోనే ఆర్యవైశ్యుల అభివృద్ధి**

సుల్తానాబాద్: ఐక్యతతోనే ఆర్యవైశ్యుల అభివృద్ధి సాధ్యమని రైస్ మిల్లు అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు నగునూరి అశోక్ కుమార్ అన్నారు. మండల కేంద్రంలోని ఆర్యవైశ్య భవన్‌లో నూతనంగా ఎన్నుకున్న కార్యవర్గంతో శుక్రవారం ఆయన ప్రమాణ స్వీకారం చేయించారు.

● **రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక**

గోదావరిఖనిటౌన్: స్థానిక తెలంగాణ మైనారిటీ వెల్ఫేర్ పాఠశాల విద్యార్థులు జిల్లాస్థాయి బేస్‌బాల్ పోటీల్లో ప్రతిభ కనబరిచారు. 14 నుంచి 16 తేదీ వరకు నిర్మల్ జిల్లాలో నిర్వహించే రాష్ట్రస్థాయి బేస్‌బాల్ పోటీలకు ఎంపికై నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ గుల్బమ్ శ్రీధర్ శుక్రవారం తెలిపారు. ఎంపికైన 10వ తరగతి విద్యార్థులు ఎండీ షాహిద్ పాషా, ఎండీ సల్మాన్, ఐ.శ్యాంపాల్, జె.సంకీర్తరావు, ఆశిష్ సాయి, 9వ తరగతి విద్యార్థులు ఆర్.అజయ్, సంతోష్‌ను ప్రిన్సిపాల్ శ్రీధర్, పీఈటీ బి.సురేశ్, కోఆర్డినేటర్ రమేశ్ అభినందించారు.

● **యూనివర్సల్ పాఠశాల విద్యార్థులు**

పాలకుర్తి: మండలంలోని జీడీనగర్‌లోని యూనివర్సల్ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు కె.రాంచరణ్, ఎ.సిద్దార్థ రాష్ట్రస్థాయి బేస్‌బాల్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల కరస్పాండెంట్ ఇస్మాయిల్ తెలిపారు. ఈనెల 14, 15, 16 నిర్మల్ జిల్లా కేంద్రంలో జరిగే పోటీల్లో పాల్గొంటారని పేర్కొన్నారు.



జూలపల్లి: గ్రామీణ యువతను క్రీడల్లో మెరికలుగా తీర్చిదిద్దేందుకు గత ప్రభుత్వం ప్రతీ గ్రామంలో తెలంగాణ క్రీడా ప్రాంగణాలకు శ్రీకారం చుట్టింది. క్రీడా ప్రాంగణాలకు బోర్డులు పెట్టగా మండల కేంద్రంలో మాత్రం పాఠశాల గోడకు కిందనే భూమిపై పెట్టారు. ప్రజలందరికీ కనిపించేంలా ఏర్పాటు చేయాల్సిన బోర్డు కింద పెట్టడంపై క్రీడాకారుల నుంచి విమర్శలు వస్తున్నాయి. క్రీడా ప్రాంగణ బోర్డును పైన పెట్టాలని స్థానికులు కోరుతున్నారు.

వాట్సప్ చేయండి..

మా ఫోన్ నంబర్ : 98499 71500

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

సింగరేణి వార్తలు

రీజనల్ స్థాయి క్రీడాపోటీలు ప్రారంభం



పోటీలను ప్రారంభిస్తున్న జీఎం జి.రఘుపతి

రామగిరి: ఆర్జీ–3, ఏపీఏ ఏరియాలోని వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం క్రీడాపోటీలను ఆర్జీ–3 ఎస్‌వోటూ జీఎం జి.రఘుపతి ప్రారంభించారు. రీజనల్ స్థాయి బాడీ బిల్డింగ్, వెయిట్ లిఫ్టింగ్ పోటీలను సెంటనరీకాలనీ రాణి రుద్రమదేవి క్రీడాప్రాంగణంలో ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ కంపెనీ, కోల్ ఇండియా స్థాయిలో నిర్వహించే పోటీల్లో నైపుణ్యం ప్రదర్శించి రీజియన్ పేరు నిలబెట్టాలన్నారు. గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు ఎం.రామచంద్రారెడ్డి, సమ్మయ్య, అధికారుల సంఘం ప్రతినిధి శ్రీనివాస్, గౌరవ కార్యదర్శి సునీల్ ప్రసాద్, స్పోర్ట్స్ సూపర్‌వైజర్ పర్శ శ్రీనివాస్, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ కె.వి.నరసింహారెడ్డి పాల్గొన్నారు.

అప్రెంటిస్‌షిప్ శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

గోదావరిఖని: ఐటీఐ పూర్తి చేసిన యువత సింగరేణిలో అప్రెంటిస్‌షిప్ చేసేందుకు ఏరియాలోని సింగరేణి ఉద్యోగుల పిల్లలు, మాజీ ఉద్యోగుల పిల్లలు, ప్రాజెక్టు ప్రభావిత, పునరావాస గ్రామాల యువత నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆర్జీ–1 జీఎం డి.లలిత్ కుమార్ తెలిపారు. 2024–25 సంవత్సరానికి వివిధ ట్రేడ్‌ల ఐటీఐ అభ్యర్థులకు మినిస్ట్రీ ఆఫ్ స్కిల్ డెవలప్మెంట్, ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ (యంఎస్‌డీఈ) రీజినల్ డైరెక్టర్ ఆఫ్ స్కిల్ డెవలప్మెంట్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ హైదరాబాద్ వారి ఆదేశాల మేరకు సింగరేణి సంస్థ నందు నేషనల్ అప్రెంటిస్‌షిప్ ప్రమోషన్ స్కీమ్ వెబ్ పోర్టల్‌లో అభ్యర్థులు తమ వివరాలను పొందుపరచాలని సూచించారు. అప్రెంటిస్‌షిప్ శిక్షణ పొందేందుకు ఆసక్తి ఉన్న అభ్యర్థులు ప్రభుత్వ వెబ్ పోర్టల్ తర్వాత, సింగరేణి వెబ్‌పోర్టల్‌లో నమోదు చేసుకోవాలన్నారు. 24వ తేదీలోపు ఏరియాలోని ఎంవీటీసీ కార్యాలయంలో సమర్పించాలన్నారు.

సీఎంపీఎఫ్ చిట్టీల పంపిణీ




చిట్టీలు పంపిణీ చేస్తున్న జీఎం లలిత్‌కుమార్

గోదావరిఖని: ఏరియా ఉద్యోగులకు సీఎంపీఎఫ్ చిట్టీలను ఆర్జీ–1 జీఎం లలిత్‌కుమార్ శుక్రవారం అందజేశారు. జీఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో జరిగిన కార్యక్రమంలో 2022–23 ఆర్థిక సంవత్సరంలో కోల్‌మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ (సీఎంపీఎఫ్) నిల్వలకు సంబంధించిన చిట్టీలను పంపిణీ చేశారు. ఏఐటీయూసీ నాయకులు స్వామి, ఆరెల్లి పోషం, పర్సనల్ మేనేజర్ కిరణ్‌బాబు, రవీందర్ రెడ్డి, ఎన్విరాన్‌మెంట్ అధికారి ఆంజనేయప్రసాద్, సీనియర్ పీవో శ్రావణ్‌కుమార్, హనుమంతరావు పాల్గొన్నారు.

మారుపేర్ల సమస్యపై గుర్తింపు సంఘం స్పందించాలి

గోదావరిఖని: సింగరేణిలో మారుపేర్ల సమస్యలపై గుర్తింపు, ప్రాతినిధ్య సంఘంతో పాటు జాతీయ కార్మిక సంఘాలు స్పందించాలని డిపెండెంట్‌లు కోరారు. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గత ఎన్నికల సందర్భంలో మారుపేర్ల డిపెండెంట్లకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారని, కానీ ఇప్పటి వరకు పట్టించుకోలేదన్నారు. తమ సమస్యను యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లేందుకు ఈనెల 20న ఆర్జీ–1 జీఎం కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. సమావేశంలో డిపెండెంట్లు శ్రావణ్, కార్తీక్, సాయికుమార్, రాజయ్య, సత్యం, శ్రీనివాస్, ఐలయ్య, సదానందం తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల సొంతింటి కల నెరవేర్చుతాం



మాట్లాడుతున్న నాయకులు

గోదావరిఖని: సింగరేణి కార్మికుల సొంతింటి కల నెరవేర్చుతామని ఐఎన్‌టీయూసీ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ నర్సింహారెడ్డి అన్నారు. జీడీకే–11గనిలో శుక్రవారం ఏర్పాటు చేసిన గేట్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. పెర్క్స్‌పై విధించే ఇన్‌కమ్ టాక్స్ రద్దు చేయిస్తామని, సింగరేణికి వచ్చిన లాభాల్లో వాటాను కార్మికులకు త్వరలో అందజేపిస్తామన్నారు. ఈప్రాంత అభివృద్ధి కోసం కార్మికుల సంక్షేమం కోసం ఐఎన్‌టీయూసీ అండగా ఉంటుందని పేర్కొన్నారు. సమావేశంలో నాయకులు కె.సదానందం, లింగస్వామి, గడ్డం కృష్ణ, పోతరవేన సమ్మయ్య, బేబీ శ్రీనివాస్, మండ రమేశ్, నీరటి సాగర్, బూర జగన్, ఎదులాపురం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్జీ–2 పర్సనల్ డీజీఎం బదిలీ

గోదావరిఖని: సింగరేణి సంస్థ రామగుండం డివిజన్–2 పరిధిలోని డీజీఎం పర్సనల్ జి.రాజేంద్రప్రసాద్‌ను గురువారం బదిలీ చేస్తూ ఆదేశాలు జారీ అయ్యాయి. ఆర్జీ–2 నుంచి కార్పొరేట్‌లోని వెల్ఫేర్ వింగ్‌కు బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

ఎమ్మెల్యే తీరుతో పనుల్లో జాప్యం

పెద్దపల్లిరూరల్: స్థానిక ఎమ్మెల్యే విజయరమణారావు అనుసరిస్తున్న విధానాలతో పట్టణంలో అభివృద్ధి పనుల్లో జాప్యం జరుగుతోందని బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఉప్పు రాజ్‌కుమార్ ఆరోపించారు. పెద్దపల్లిలో శుక్రవారం ఆయన మాట్లాడారు. గతంలో అప్పటి మంత్రి కేటీఆర్ మంజూరు చేసిన నిధులతో చేపట్టాల్సిన పనులను రద్దు చేసి మళ్లీ కొత్తగా టెండర్లు పిలవడమేంటని ప్రశ్నించారు. కౌన్సిలర్లు శ్రీనివాస్, చంద్రశేఖర్, సరేశ్‌బాబు, స్వామి, కోఆప్షన్ సభ్యులు చంద్రమౌళి, ఫహీం, నాయకులు ఉన్నారు.

పోషకాహారం తీసుకోవాలి

ముత్తారం: ముత్తారంలోని రైతువేదిక కార్యాలయంలో నిర్వహించిన పోషణ్ అభియాన్ పోషణమాసం నిర్వహించారు. ఎంపీడీవో సురేశ్, ఐసీడీఎస్ సీడీపీవో పుష్పలత మాట్లాడుతూ పోషకాహారం తీసుకోవాలన్నారు. పిల్లలకు అక్షరాభ్యాసం, బాలింతలకు సీమంతం చేశారు.